# Earthquake Relief Assistance for the people of Afghanistan

June 24, 2022

## ఆఫ్ఘనిస్థాన్ ప్రజలకు భూకంప ఉపశమన సహాయం

జూన్ 24, 2022

ఆఫ్ఘనిస్థాన్‌లో 2022 జూన్ 22న సంభవించిన విషాద భూకంపంలో భారీ విధ్వంసం చోటుచేసుకోవడం అలాగే విలువైన ప్రాణాలను కోల్పోయిన నేపథ్యంలో భారత ప్రభుత్వం వెనువెంటనే ప్రతిస్పందించింది. ఆఫ్ఘనిస్థాన్ ప్రజల కోసం రెండు విమానాలల్లో 27 టన్నుల అత్యవసర ఉపశమన సహాయాన్ని పంపింది.

ఈ ఉపశమన సహాయంలో కుటుంబ రిడ్జ్ టెంట్లు, స్లీపింగ్ బ్యాగులు, దుప్పట్లు, స్లీపింగ్ మ్యాట్లు మొదలైన వాటితో సహా అత్యవసర వస్తువులు ఉన్నాయి. ఈ ఉపశమన సరుకును కాబూల్‌లోని ఐక్యరాజ్యసమితి మానవతా వ్యవహారాల సమన్వయ కార్యాలయం (యూఎన్ఓసీహెచ్ఏ) మరియు ఆఫ్ఘన్ రెడ్ క్రెసెంట్ సొసైటీ (ఏఆర్సీఎస్)కి అందజేస్తారు.

శతాబ్దాల నాటి పురాతన సంబంధాలను పంచుకుంటున్న ఆఫ్ఘనిస్థాన్ ప్రజలకు భారత్ ఎప్పటిలాగే సంఘీభావంగా నిలుస్తుంది, అలాగే ఆఫ్ఘన్ ప్రజలకు తక్షణ ఉపశమన సహాయాన్ని అందించేందుకు దృఢంగా కట్టుబడి ఉంటుంది.

**న్యూఢిల్లీ**

**జూన్ 24, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.